## క్లుప్తంగా

### ఎల్‌ఓసీ అందజేత



జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన పి.నగేష్ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, వైద్య ఖర్చుల నిమిత్తం నగేష్‌కు మంజూరైన రూ. లక్ష ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండలోని తన నివాసంలో బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికాయల అశోక్, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో నాయకత్వ లక్షణాలు

జనగామ రూరల్ : యువత క్రీడల్లో పాల్గొంటే నాయకత్వ లక్షణాలు అలవడుతాయని కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీనాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డు పరిధి వీవర్స్ కాలనీలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కెప్టెన్ బేతి సాకేత్, గుర్రం సాయి, చిదురాల గణేష్, ఉపేందర్ , లక్ష్మణ్‌దాస్, వెంకటేశ్వర్లు, జయరాములు, శంకర్, శివ పాల్గొన్నారు.

### ఎన్నిక



ఉపేందర్‌రెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని ఆలింపూర్ గ్రామంలో విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సొసైటీ అధ్యక్షుడిగా ఉమ్మెంతల ఉపేందర్‌రెడ్డిని సభ్యులు ఎన్నుకున్నారు. బుధవారం సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ ఎన్నికను నిర్వహించగా డైరెక్టర్లుగా జ్యోతి భాస్కర్, మహంకాళి అంజనేయులు, పాతూరి చిన్నరాంరెడ్డి, రాంరెడ్డి, ఎలికట్టె సత్తయ్య, శాంతయ్య, పర్వతం పాపయ్య, అన్నెబోయిన బాలయ్య, చల్ల రాజిరెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందేలా చూస్తామన్నారు.

### బాలరాముడిని దర్శించుకున్న బ్రహ్మారెడ్డి



జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అయోధ్య రామమందిరాన్ని బుధవారం సందర్శించి బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరు అయోధ్య రామమందిరాన్ని సందర్శించాలని ఆయన కోరారు.

### ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన పరమేశ్వర్



జనగామ: ప్రభుత్వ ముఖ్య సలహాదారుడిగా నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రామగళ్ల పరమేశ్వర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**వేం నరేందర్‌రెడ్డిని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు**

జఫర్‌గఢ్: ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని వడ్డెగూడెంకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

### ఎస్‌ఆర్‌ఎస్పీ కాల్వ పూడికతీత పనులు



దేవరుప్పుల: మండలంలోని వాగు పరివాహక ప్రాంతాల్లో భూగర్భజలాలు పెంచేందుకు దోహదపడే గోదావరి సాగునీటి మళ్లింపునకు మరమ్మతులు చేపట్టారు. బుధవారం మండల సరిహద్దు శాతాపురం కాల్వవద్ద పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి ఆదేశాల మేరకు సదరు శాఖ అధికారులు స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి వచ్చే ఎస్‌ఆర్‌ఎస్పీ కాల్వ పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరి జలాలు వచ్చే ప్రాంతంలో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పరీదుల భాస్కర్, సజ్జన్‌నాయక్, మహేందర్‌జీ ఉన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



కొడకండ్ల: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సరళ



జనగామ రూరల్: మాట్లాడుతున్న ఎస్సై శ్వేత



పాలకుర్తి టౌన్: మాట్లాడుతున్న స్ఫూర్తి

● ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

కొడకండ్ల: బాలికలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ రాణించాలని ఐసీడీఎస్ సూజర్‌వైజరు సరళ కోరారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎస్‌ఓ పేరం శారద, సిబ్బంది పాల్గొన్నారు.

**బాలికలు ఎందులోనూ తక్కువ కాదు**

తరిగొప్పుల: బాలికలు ఏ రంగంలోనూ తక్కువ కాదని, శ్రద్ధగా చదువుకుని కలలను సాకారం చేసుకోవాలని, భయాన్ని విడిచి పెడితే భవిష్యత్ అంతా బాలికలదేనని ఎస్సై దూదిమెట్ల నరేష్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని బాలల హక్కులు, బాల్య వివాహాలు పోక్సో చట్టం, సైబర్ క్రైం, సోషల్ మీడియా తదితర అంశాలపై స్థానిక కేజీబీవీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాలికలు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారిని గోవిందు రజిత,ఏఎస్సై గౌస్ హసన్ ఖాన్,హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి**

జఫర్‌గఢ్: బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్సై మహేందర్ కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎస్సై హాజరై మాట్లాడారు. చదువులో బాలురుల కంటే బాలికలే ఎక్కువగా రాణిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కరాటేతో ఆత్మస్థైర్యాన్ని పొందవచ్చు**

కరాటే శిక్షణ ద్వారా బాలికలు ఆత్మస్థైర్యాన్ని పొందవచ్చునని రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెపు రాజేంద్రం అన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా, మోడల్ విద్యాలయాల్లోని బాలికలకు కరాటేపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**బాల్య వివాహాలతో ఇబ్బందులు**

పాలకుర్తి టౌన్: బాల్య వివాహాలతో ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని వైద్యాధికారి స్ఫూర్తి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. రమణ మేడం, ఆశ వర్కర్లు రజిత, సరిత, ఉపాధ్యాయులు హైమవతి, సంధ్య, సుప్రియ, వాణిశ్రీ, అశ్లేష, మానస, సరిత, శైలజ, స్వప్న పాల్గొన్నారు.

**బాలికల విద్యతోనే సాధికారత సాధ్యం**

లింగాలఘణపురం: బాలికల విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బండ్లగూడెం సర్పంచ్ విజయ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, ఏసీడీపీఓ విక్టోరియా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మల్లికార్జున్, ఉపాధ్యాయ బృందం పద్మ, పద్మజ, సుమతి, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి**

జనగామ రూరల్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని ఎస్సై శ్వేత అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని చౌడారం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏఎస్‌ఐ మనోహర్, కానిస్టేబుల్ పుప్పాల అనిత, ఎస్‌వో డీ రాణి తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల: అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేష్



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న ఎస్సై మహేందర్



లింగాలఘణపురం: కసూర్బా పాఠశాలలో..

# ముగ్గులు, వ్యాసరచన పోటీలు

నర్మెట్ట: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని వెల్దండ గ్రామంలో రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ముగ్గులు, వ్యాసరచన నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లం అనివాశ్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 26వ తేదీన బహుమతులు అందజేస్తామని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ప్రధాన కార్యదర్శి నవీన్, కార్యదర్శి రాజు, నీల శ్రీకాంత్, మోహన్ బాషా, చిరంజీవి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, విజయ, కవిత శ్రీ, తిరుమల రెడ్డి, ప్రేమలత పాల్గొన్నారు.



నర్మెట: ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులతో యూత్ సభ్యులు

**విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి**

దేవరుప్పుల: విద్యతోపాటు క్రీడారంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చాలని ఉస్మానియా జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తలపెట్టిన వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైస్కూల్ కరస్పాండెంట్ టి.పాండు కృష్ణ, ప్రిన్సిపాల్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ జి.కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు రవీందర్, ఖలీల్, పీఈటీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పుల: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పృథ్వీరెడ్డి

## జాతర పనుల పరిశీలన

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ, జిట్టెగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర పనులను జెడ్పీటీసీ మారపాక రవి, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర కుమారుడు ఇమాన్యుయల్ రాజు బుధవారం సందర్శించారు. జాతర ప్రాంగణంలో గద్దెల వద్ద జరుగుతున్న చదును చేసే పనులను పరిశీలించారు. అనంతరం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రవి, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, చైర్మన్ మహేందర్ మాట్లాడారు. భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, ట్రాన్స్‌కో ఏఈ చంద్రమోహన్, జాతర కమిటీ వైస్ చైర్మన్ సుమన్‌నాయక్, నాయకులు శిరీష్‌రెడ్డి, మార్క శ్రీను, మారపాక వసంత్, బాబు, దయాకర్, బొందయ్య, చల్లా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



గద్దెల వద్ద పూజ చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు

**చిల్పూరు మండలంలో..**

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్, చిల్పూరు, లింగంపల్లి, శ్రీపతిపల్లి గ్రామాల్లో ఫిబ్రవరి 21 నుంచి నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర కోసం చేపడుతున్న పనులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు. భక్తులకు కావల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు ఇమాన్యుయల్, తీగల మహేదర్, గడ్డమీది సురేష్, నాగరబోయిన శ్రీరాములు, బోళ్ల రాజ్‌కుమార్, తోట శ్రీనివాస్, పుట్ట రాజు, గాలి రాజు ఉన్నారు.

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి విరాళం

రఘునాథపల్లి: మండలంలోని సోమయ్యకుంటతండా శివారు నక్కపొక్కలతండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయ నిర్మాణానికి మాధారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, లింగాల ఘణపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ 50,116 వేల విరాళం అందజేశారు. బుధవారం హైదరాబాద్‌లో విరాళం అందించగా స్థానిక ప్రజా ప్రతినిధులు వంశీధర్‌రెడ్డిని శాలువాతో అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వంశీదర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడిగా ఆలయ నిర్మాణం చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు. గ్రామస్తులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గుగులోత్ బిక్కునాయక్, కెతావత్ నర్సింహానాయక్, గుగులోత్ దేవయ్యానాయక్, తిరుపతినాయక్, రాజునాయక్, ఈర్యానాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



జెడ్పీటీసీని అభినందిస్తున్న ఆలయ నిర్వాహకులు

## రైతు సేవా కేంద్రాల తనిఖీ

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్, జఫర్‌గఢ్ గ్రామాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి దీప్తి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో ఉన్న ఎరువులు, విత్తనాలకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ అనుమతి, లైసెన్స్ రెన్యూవల్ తదితర వివరాలను సమగ్రంగా తనిఖీ చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్, ఏఓ

## పార్టీ బలోపేతానికి పాటుపడాలి

చిల్పూరు: గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు పాటుపడాలని పార్టీ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ అన్నారు. మండలంలోని నష్కల్ గ్రామంలో బుధవారం ఎంపీటీసీ పాశం శిరీషసురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా కూరపాటి సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా పాశం రఘు, కోశాధికారిగా పాశం ప్రవీణ్, కార్యదర్శిగా చాగంటి అనిల్, ప్రధాన కార్యదర్శులుగా కొతాడి కుమార్, పాశం అరవింద్, యూత్, ఎస్సీసెల్, బీసీ సెల్ అధ్యక్షులుగా శాగంటి మణి, పాశం జయాకర్, మోడెం రాంబాబు, గంగారపు ఈశ్వర్, మోడెం స్వప్నలు ఎన్నికయ్యారు. గాదె రవి, పాశం రవి, రంజిత్, అరవింద్, ప్రవీణ్, కోతి రాజు, రవి పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులు

## నాయీబ్రాహ్మణుల హర్షం

లింగాలఘణపురం: బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం హర్షణీయమని నాయీబ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల గణేష్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసి ఎనలేని సేవలు చేసిన కర్పూర్ ఠాకూర్ నాయీబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అభినాశ్, కోశాధికారి శ్రీరాములు, మండల అధ్యక్షుడు కేశెపు లక్ష్మీనారాయణ, లింగాల ప్రభాకర్ ఉన్నారు.

## అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

లింగాలఘణపురం: మండలంలోని నేలపోగుల గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉప సర్పంచ్ అవుల ఎల్లమ్మ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఉప సర్పంచ్‌గా తన సంతకాన్ని ఫోర్జరీ చేసి నిధులు డ్రా చేశారని, ఉపసర్పంచ్‌గా జాయింట్ చెక్‌పవర్ ఉన్నప్పటికి ఐదేళ్ల పదవీ కాలంలో కేవలం ఆరుసార్లు మాత్రమే చెక్కులపై సంతకాలు చేశానని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ నర్సయ్య ఉన్నారు.

## అనిల్‌కు ప్రశంసపత్రం



దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువతను చైతన్యవంతుల్ని చేసి పార్టీ పూర్వవైభవం కోసం పాటుపడిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల అనిల్‌కు ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందించారు. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో శివసేనారెడ్డితోపాటు ముధయాష్కిగౌడ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ రావడంపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్‌కు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి సాయం

పాలకుర్తి: మండలంలోని కేవ్లా తండాకు చెందిన బానోత్ జమ్కు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బుధవారం సంత్ సేవాలాల్ మహరాజ్ ధర్మం పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, నిత్యావసరాలు, రూ. 2 వేలు సాయం అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ బానోత్ మహేందర్, భూక్యా యాకుబ్ సర్పంచ్, సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి**

చిల్పూరు: చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని హెచ్‌ఎం వాణిరాణి అన్నారు. మండలంలోని కొండాపూర్ పంచాయతీ పరిధిలోని కొండాపూర్‌తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు హెచ్‌ఎం బహుమతులను అందజేశారు.

**ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్‌ఓలు నేడు(గురువారం) 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. మండలంలోని 26 గ్రామ పంచాయితీల్లోని 47 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలందరిని కార్యక్రంలో భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో ముగ్గులను వేయించాలని, అదే విధంగా ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించాలన్నారు.

**పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి**

పాలకుర్తి టౌన్: మండల పరిధిలోని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ 2020 నవంబర్ 01వ తేదీలోపు పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అర్హులు ఫారమ్-18 నింపి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

**వ్యక్తి అదృశ్యం**



సత్యనారాయణ

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన బత్తుల సత్యనారాయణ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ తిరిగి ఇంటికి రాలేదన్నారు. రెడ్ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడని, కనిపిస్తే పోలీసులకు లేదా 9553621805కి కాల్ చేయాలని కోరారు.

**రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహం**



స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల పక్కన ఓ షట్టర్ ముందు గుర్తు తెలియని వ్యక్తి(45) బుధవారం ఉలుకుపలుకు లేకుండా పడి ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని సదరు వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించారు. మృతుడు ఛామనఛాయలో ఉన్నాడని, నలుపు చుక్కలు ఉన్న తెల్ల షర్టు, నలుపురంగు ప్యాంటు ధరించినట్లు తెలిపారు. ఆర్‌ఐ రవీందర్ ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురిలో భద్రపరిచామని, ఎవరైనా గుర్తిస్తే ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్-87126-85261 నంబర్‌లో సంప్రదించాలని ఎస్సై సూచించారు.

**నేడు సర్వసభ్య సమావేశం**

జఫర్‌గఢ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు (గురువారం) ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల పనితీరుతో పాటు ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**గ్రామాభివృద్ధికి సహకరించాలి**

బచ్చన్నపేట: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు సహకరించాలని మండలంలోని బండనాగారం సర్పంచ్ శివరాత్రి కవితరాజనర్సు అన్నారు. బుధవారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అభివృద్ధి ప్రణాళిక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ఉప సర్పంచ్ అత్కూరి బత్తిని రాజలింగం, పంచాయతీ కార్యదర్శి భరత్ , ఏఈఓ రాజు, ఏఎన్‌ఎం ప్రణీత, అంగన్‌వాడీ టీచర్ రజిత పాల్గొన్నారు.

**అంత్యక్రియలకు కుండ ఉచితం**

బచ్చన్నపేట: గ్రామంలో ఎవరైనా మృతి చెందితే కుండను ఉచితంగా అందించాలని మండలంలోని కట్కూర్ గ్రామ శాలివాహన (కుమ్మరి) సంఘం సభ్యులు తీర్మానం చేశారు. బుధవారం గ్రామస్తుల సమక్షంలో సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఏ వ్యక్తి అయినా మృతి చెందితే కుండను ఉచితంగా అందజేస్తామని, వివాహానికి రూ.1200లు, దేవుని పట్నం వేస్తే రూ.4వేలు, బోనం కుండకు రూ.100 తీసుకోవాలని తీర్మానం చేసుకున్నారు. నర్సయ్య, నవీన్, నరేష్, నర్సమ్మ, ఎల్లయ్య పాల్గొన్నారు.

**కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక**



రవి, అధ్యక్షుడు

తరిగొప్పుల: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జాలుబాయితండా, నర్సాపూర్ గ్రామంలో కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జరుపుల రవి, ఇరుమల్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా సభావత్ హన్మంతు, ఎర్రబెల్లి అంజయ్య, కార్యదర్శులుగా సభావత్ బాలు, తాడెం పాడి, సహాయ కార్యదర్శిగా ఎంగల మల్లయ్య, కోశాధికారులుగా సభావత్ రమేష్, భాషబోయిన రవి, సలహాదారులుగా ఇరుమల్ల రాజయ్య, చిక్కొండ పోషయ్య , అల్లిబిల్లి రాజు, గుంటి జంపయ్య, భూక్య రమేష్, సభావత్ హరిలాల్, రవి, భీముడు,భదావత్ తిరుపతి, జరుపుల రమ్‌సింగ్, కొడావత్ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, అంకం సతయ్య, ఎర్రవెల్లి పోషయ్య, దామెరలూకా, మంద చంద్రయ్య, సభావత్ శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలు చేయాలి

జనగామ రూరల్: కార్మిక వ్యతిరేఖ విధానాలపై ఐక్య పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల హక్కులపై విజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో మతోన్మాద దాడులు పెరుగుతున్నాయని, ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వాటిని మరచిపోయిందని విమర్శించారు. హక్కుల సాధనకు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వీరయ్య, జోగు ప్రకాష్, ఉపేందర్, ప్రకాష్, మీట్యానాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

## ఘన్‌పూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..

స్టేషన్‌ఘన్‌పూర్: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన స్టేషన్ ఘన్‌పూర్‌ను గత ఐదేళ్లలో అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసేలా శాయశక్తులా కృషి చేశామని సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. ఘన్‌పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పాలక మండలి సర్వసభ్య సమావేశాన్ని బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈఓ ఏదునూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సహకారంతో గ్రామ పంచాయతీ పాలక మండలితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీల ఐలయ్య, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ సురేష్‌కుమార్

## 'కేంద్ర విధానాలను ప్రతిఘటించాలి'

స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కార్మిక కర్షక ఐక్యత మండల సదస్సును ఉమ్మడిగా నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి కొడెపాక యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. బీజేపీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి లౌకికవాదాన్ని రక్షించాలన్నారు. మారపాక మధుబాబు, కిష్టయ్య, కుమార్, వెంకటనర్సు, లాజర్, రవి, చిన్నరాజు, రాంబాబు పాల్గొన్నారు.